# పయ్యావుల ప్రజా దర్బార్..!!

.....ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..... మంత్రి పయ్యావుల ప్రజాదర్బార్”

....రాష్ట్ర ఆర్థిక డ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..

అనంతపురం, ఏప్రిల్ 05 :సీమ వార్త





అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజా సమస్యల పరిష్కరణకు “ప్రజాదర్బార్” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు సమస్యలను స్వయంగా విన్న మంత్రివర్యులు వారి నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రివర్యులు స్పష్టం చేశారు.


సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

సోమవారం 6 ఏప్రిల్ 2026


# దళిత మహిళలకు రక్షణ కరువైంది..!!

.....తీవ్ర విమర్శలు గుప్పించిన వైయస్సార్సీపి ఎస్సి సెల్ నాయకులు

.....అర్ధనగ్నంతో.. బొచ్చెలు చేతబట్టి నిరసన తెలిపిన దళిత నాయకులు

.....దళితులపై దాడులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం

--.వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి ఫైర్.

....పుట్టపర్తిలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.



పుట్టపర్తి ఏప్రిల్05 (సీమవార్త బ్యూరో) :-

దళిత ముద్దుబిడ్డ, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రావు జయంతి వేడుకలను ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం రాష్ట్రంలో దళిత మహిళలపై జరుగుతున్న దారుణాలకు నిరసనగా వైయస్సార్సీపీ దళిత నాయకులు పార్టీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. వైకాపా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నాయకులు అర్ధనగ్నంగా రోడ్డుపై బైఠాయించి కుండలు (బొచ్చెలు) చేతబట్టి భిక్షాటన చేస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాలనలో దళిత మహిళలకు భద్రత లేకుండా పోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార పార్టీకి చెందిన - మిగతా3లో




## సమన్వత్వానికి ప్రత్యేక బాబు జగజీవన్ రాయ్..!,

....పుట్టపర్తి లో...బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

# ముత్యాల ముగ్గుల్లో అమరావతి..!!

....ఇది నా అమరావతి.. ఇది నా రాజధాని..!!

.....ఏ నోట విన్నా ఇదే వినిపిస్తోంది... ఎమ్మెల్యే పరిటాల సునీత

....నసనకోటలో అమరావతి సంబరాలు.. ముగ్గులతో ఆకట్టుకున్న మహిళలు

....మహిళలను సన్మానించి.. చీరలు అందజేసిన ఎమ్మెల్యే సునీత

....లి6మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత



రామగిరి ఏప్రిల్ 05 సీమ వార్త.

ఎవరి నోట విన్నా.. ఇది నా అమరావతి ఇది నా రాజధాని అన్న మాటే వినిపిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ కేంద్రంలో అమరావతి సంబరాలు కార్యక్రమాలు పండుగ వాతావరణంలో జరిగాయి. అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత రావడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా తమ ఇళ్ల ముందు అందమైన ముగ్గులతో తమ ఆనందాన్ని తెలియజేశారు. ప్రతిచోట ఇది నా అమరావతి.. ఇది నా రాజధాని అని రాస్తూ అందమైన రంగవల్లులతో ఆకట్టుకున్నారు. ఈ ముగ్గులను ఎమ్మెల్యే - మిగతా3లో

# నేడు యాడికి కి చంద్రబాబు..... పర్యటనకు సర్వం సిద్ధం.

....ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.

.....యాడికిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర రిహాబిలిటేషన్ రీ సెటిల్మెంట్ డైరెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..



# అల్లు అర్జున్ ఫ్యాన్స్ చే... 14 ఏళ్ల బాలికలకు “వాసగిరి” వ్యాక్సిన్..!!

.....అల్లు అర్జున్ అభిమానుల సామాజిక సేవ.

..... పాల్గొన్న... నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ.







గుంతకల్ ఏప్రిల్ 5 సీమ వార్త.

గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ వాసగిరి మణికంఠ గారు తన నివాసంలో వ్యాక్సిన్ ఉపయోగం తెలుపుతూ రూపొందించిన అవగాహన పోస్టర్లను అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అల్లు అర్జున్ అభిమానులు గౌరవంగా వాసగిరి మణికంఠ కు మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు. అనంతరం వాసగిరి మణికంఠ మాట్లాడుతూ...14 ఏళ్లు నిండిన బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని భావిభారత మహిళల కోసం ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రచారం కల్పిస్తున్న అల్లుఅర్జున్ కు మరియు వారి అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. మున్ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అల్లుఅర్జున్ ఫాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ మరియు జిల్లా సెక్రెటరీ నాసిర్ అల్లు అర్జున్ అభిమాన సంఘం నాయకులు వెంకీ, హరీష్, మురళి, జాన్, భీమా, నిఖిల్, రూపేష్, షరీఫ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీమవార్త

సోమవారం 6 ఏప్రిల్ 2026

## అవమాన భారతాన్ని చీల్చుకొని ఎగిసిన జాతి కేతనం బాబు జగ్జీవన్ రామ్: యుటిఎఫ్

మడకశిర ఏప్రిల్ 5 సీమ వార్త




మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు . మాలింగప్ప, వై జోగప్ప ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్య జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సవ్యసాచి, సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్.స్వతంత్ర భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత హక్కులను రాజ్యాంగంలో పొందపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి ఆయన కృషి మరుపు రానిది, కేంద్ర మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చి దేశాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం,రక్షణ మంత్రిగా పాకిస్తాన్ పై ఘన విజయం,కార్మిక శాఖ మంత్రిగా కార్మిక పక్షపాత చట్టాలు,పౌర శాఖ మాత్యులుగా నేటి ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దార్శనికుడు పేదల పక్షపాతి అని పేర్కొన్నారు.నాయకులు ఓబన్న, దేవరాజు,హనుమంతరాయ,అశోక్, నంజప్ప,సూరి,నరసింహరాజ్, రామంజప్ప పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేసిన వైకాపా ఎస్సీసీ మెంబర్ గోవర్ధన్ రెడ్డి

మడకశిర ఏప్రిల్ 5 సీమ వార్త



మండల పరిధిలోని వైబి హళ్లి పంచాయితీ కోడి పల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు ఆర్థిక సహాయం చేసిన వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి . వారికి కృతజ్ఞతలు తెలిపిన కోడి పల్లి ఎస్సీ సెల్ నాయకులు ఈ కార్యక్రమంలో స్టేట్ పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ,రాణా ప్రతాపరెడ్డి ,మండల్ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు వైసి వెంకట రంగారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, యోగానంద రెడ్డి, కృష్ణయ్య గౌడ్, పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అశ్వతప్ప ,రంగనాథ్ రమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఈస్టర్ దినోత్సవం వేడుకలు



అమరాపురం ఏప్రిల్ 5 సీమవార్త

అమరాపురం మండల కేంద్రంలోని బెరకా మందిరం, షాలోమ్ ప్రార్థన మందిరం, కాపేరును ప్రార్థన మందిరంలలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించినట్లు పాస్టర్ లు శ్రీనివాసులు, ప్రకాష్ రావు, జయకుమార్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్,ల ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ ఆదివారం ఏసుక్రీస్తు మృతుల నుండి పునరుత్థానం చెందిన రోజుగా జరుపుకుంటారు. ఈ ఘట్టం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం. సిలువ వేయబడి, సమాధి చేయబడిన తర్వాత యేసు తాను చెప్పినట్లే మూడవ రోజున తిరిగి లేచారు. ఈస్టర్ మరణాన్ని జయించడానికి ప్రతీకగా జరుపుకునే పండుగ. ఈస్టర్ క్రిస్టియన్లకు ముఖ్యమైన రోజు.ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి రావడమే ఈస్టర్.. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు మరియు క్రైస్తవులు మహిళలు పెద్దలు పిల్లలందరూ కూడా ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు



మడకశిర ఏప్రిల్ 5 సీమ వార్త

కర్ణాటక రాష్ట్రం పావగడ శ్రీ సాయిరాం కన్వెన్షన్ హాల్ లో జరిగిన వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి తమ్ముడు దివాకర్ రెడ్డి వెడ్స్ అమృత రిసెప్షన్ కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి, మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఈరలక్కప్ప, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి. వారితో పాటు మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడీపల్లి రంగనాథ్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ విభాగ అధ్యక్షులు నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, ఎంపీటీసీ జయరామ్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి,మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, హరి, పట్టణ కార్యదర్శులు అంజలి, రఘునందన్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, విద్యార్థి విభాగ అధ్యక్షులు వసీంబేగ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీనారాయణ, ఎస్ బాబు, జబీవుల్లా, నారాయణస్వామి, నరసింహులు, ఓబులేష్, దివాకర్, హరి,ప్రకాష్, వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

------- హంద్రీనీవా కాలువలో మృతదేహాన్ని కనుగొన్న స్థానికులు

-------- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

లేపాక్షి సీమ వార్త :





లేపాక్షి మండలం మానేపల్లి సమీపంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది న సంఘటన ఆదివారం వెలుగు చూసింది. మృతుడు హంద్రీనీవా కాలువలో తేలాడుతుండగా.. మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆదివారం ఉదయం పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి మృతుడి వద్దనున్న ఐడెంటి కార్డులను పరిశీలించారు. బెంగళూరుకు చెందిన వినయ్ కుమార్ గా పోలీసులు గుర్తించారు. మండలంలోని ఎం వెంకటాపురం గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంలో శనివారం రాత్రి బెంగళూరు నుంచి వెంకటాపురం కు బయలుదేరినట్లు తెలుస్తోంది. అయితే అయితే వినయ్ కుమార్ ను మరణాయుధాలతో గొంతుకు, తలను నరికినట్లు పోలీసులు గుర్తించారు. మార్గమ ధ్యలో ఈ సంఘటన జరగడంపై పోలీసు లు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతుడు బెంగు ళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తు న్నట్లు వారు గుర్తిం చారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్షల నిమిత్తం. హిందూపురం ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. అనుమానాస్పద స్థితి మృతి పై వివరాలు పోలీసులు దర్యాప్తు ల్లోనే తేలాల్సి ఉంది.

# పయనీర్ 3312 హైబ్రిడ్ మొక్కజొన్నతోనే అధిక దిగుబడులు.

పెనుకొండ ఏప్రిల్ 5 సీమవార్త.

పయనీర్ 3312 హైబ్రిడ్ మొక్కజొన్నతోనే అధిక దిగుబడులు సాధించ వచ్చునని పయనీర్ కంపెని సేల్స్ మేనేజర్ పవన్ తెలియజేశారు.ఆదివారం మండలంలోని గొల్లపల్లిలో రైతు ముకుంద పొలంలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పయనీర్ 3312 హైబ్రిడ్ మొక్కజొన్న రకం వంద సంవత్సరాల నుంచి వుందన్నారు.ఈ రకం మొక్కజొన్న రైతులు పొలాల్లో పెట్టడం వల్ల అధిక దిగుబడులు వస్తున్నాయని తెలియజేశారు.సరైన సమయంలో విత్తనాలు పెట్టి డ్రిఫ్ ద్వారా సమయానికి నీళ్ళు,ఎరువులు, మందులు వాడడం వల్ల ఎకరానికి 45 నుండి 50 క్వింటాళ్లు దిగుబడులు వస్తాయన్నారు.అలాగే ప్రతి రైతు అలా చేస్తే మొక్కజొన్నలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ముఖ్యంగా ఈ ఎర్ర నేలల్లో ఈ రకం విత్తనాలు వాడడం వల్ల మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే



వర్షాధారంగా పయనీర్ 35105 రకం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను వాడాలని తెలియజేశారు. పయనీర్ హైబ్రిడ్ మొక్కజొన్నలో రెండు రకాలు విత్తనాలు ఉంటాయని ఒక విత్తనం మందు పిసికారి వేసి ఉంటుందని మరో విత్తనం పిసకారి వేయకుండా




ఉంటుందన్నారు. పిసకారి వేసిన విత్తనాలు వాడితే కొద్ది వరకు ఫెర్టిలైజర్స్ వాడకుండా ఉన్నా పంట తట్టుకునే శక్తి ఉంటుందని రైతులకు సూచించారు.కార్యక్రమంలో గుట్టూరు లక్ష్మి ఫెర్టిలైజర్స్ యజమాని ఈశ్వరయ్య, రైతు ముకుంద, ప్రతాప్ రెడ్డి సంబంధిత రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

తనకల్లు, ఏప్రిల్ 5 సీమ వార్త న్యూస్...

శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గం, తనకల్లు మండలంలో మహానేత బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ వడిత్యా శంకర్ నాయక్ మరియు దళిత గిరిజన సంఘాల నాయకులు మేధావులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశానికి ఆయన అందించిన అపార సేవలను స్మరించుకుంటూ వినమ్ర నివాళులు అర్పించారు.

శంకర్ నాయక్ గారు తన ప్రసంగంలో బాబూ జగజ్జీవన్ రామ్ గారు సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకాలు అని అన్నారు. ఈ పవిత్ర దినాన ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య నేత ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ మానిటరింగ్ నెంబర్ చెరుకూరు గంగులయ్య గారు మాట్లాడుతూ దళితుల గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన చట్టాలను నేటి ప్రభుత్వాలు నీరు గారు ఉన్నాయని పాలకులు ఈ విధంగా చట్టాలను తూట్లు పొడిచే విధానాన్ని దళితులు గిరిజనులు వెనుకబడిన వర్గాల వారు గుర్తించాలని దళిత గిరిజనులు బాబు జగ్జీవన్ రావ్ స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ముందుకు



రావాలని కొని ఆడారు. కాంగ్రెస్ పార్టీ తనకల్లు మండలం కన్వీనర్ తోపు పారేశ్ గారు మాట్లాడుతూ ఆనాడు జగ్జీవన్ రావ్ గారు లాంటివారు చట్టసభలలో దళితుల గిరిజనుల అభివృద్ధి కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు వాటి ఫలితమే ఈరోజు సమాజంలో దళితులు గిరిజనులు వెనుకబడిన వారు తలెత్తుకు తిరుగుతున్నారంటే ఆనాడు వాళ్లు చూపించిన తెగువేనని కొనియాడారు. బాబు జగ్జీవన్ రావ్ 119 జయంతిని అధ్యక్షత వహించిన గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద నాయక్ మాట్లాడుతూ

దళితులు గిరిజనులు బీసీలు ఓ బీసీలు వెనకబడిన అణగారిన వర్గాల వారు నేటి రాజకీయ పార్టీల మ్యాజిక్కులో పడి కొట్టుమిట్టాడుతున్నారు దీని ఫలితంగా అణగారిన వర్గాలకు అపారమైన నష్టం జరుగుతోంది నేటి రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాన్ని గమనించకుండా వారి మాయలో పడి మోసపోవడం జరుగుతా ఉంది నేడు దేశంలో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటే అన్ని రాజకీయ పార్టీలకు వాటాల వారీగా చీలిపోయి అమ్ముడు పోతున్నారు కాబట్టి ఇది మంచి పద్ధతి కాదు నాడు



బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మరియు బాబు జగ్జీవన్ రామ్ గారి లాంటి మేధావులు చూపించిన తెగువల్లనే నేడు సమాజంలో మనుషుల్లాగా బతకగలుగుతున్నాం సమాజంలో ఇప్పుడు జరుగుతున్న రాజకీయ విడబాటు జాతికి ఎంతో అన్యాయం జరుగుతా ఉంది కాబట్టి దళిత గిరిజన మేధావులు దీన్ని గమనించి జాతిని జాగృతి చేయకపోతే సమాజంలో అత్యధిక ఓటు శాతం ఉన్న దళిత గిరిజనులు అధికారానికి దూరమై మళ్ళీ గతంలో లాగా అంటరానితనానికి పేదరికానికి బానిసత్వానికి గురి గాక తప్పదని ఆయన వివరించారు .

ఈ సమావేశానికి మండల నాయకులు ఎమ్మార్పీఎస్ తనకల్లు మండలం నాయకులు చంద్ర గారు. శంకర్ గారు గిరిజన ప్రజా సమాఖ్య కదిరి డివిజన్ నాయకులు భూక్య ఆంజనేయులు నాయక్ తనకల్లు మండలం జిపిఎస్ నాయకులు సురేంద్రనాయక్ మరియు సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు వి వెంకటరమణ గారు మరియు సిపిఐ పార్టీ గిరిజన విభాగం నాయకులు భూక్య రవీంద్ర నాయక్ గారు మరియు ప్రజలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మడకశిర ఏప్రిల్ 5 సీమ వార్త

వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త ఈర లక్కప్ప ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి దళిత ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు నరసింహ పట్టణ కన్వీనర్ ఓం కుమార్ . పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి . పట్టణ ఉపాధ్యక్షుడు గోపి . తాళక సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్ .ఏపీ 39 ఓబులేసు. అన్వేష్. నవీను. హరీష్ తదితరులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## నల్ల మాడ లో ...ఘనంగా బాబు జగజ్జీవన్ రావు 118 జయంతి వేడుకలు

నల్లమడ ఏప్రిల్ 5 సీమ వార్త.



నల్లమాడ మండల కేంద్రమైన స్వాతి క్లినిక్ ఆవరణములో బాబు జగజ్జీవన్ రామ్ 18వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయ సాధన కోసం ఎనలేని కృషిచేసిన మహానుభావుడు, కృషి వరుడు, మహానాయకుడు దళిత జన బాంధవుడు మానవతావాది సంఘసంస్కర్త ,సామాజిక వాది, సామాజిక న్యాయం కోసం అనేక పోరాటం చేసిన మహా నాయకుడిని వారి సేవలు గుర్తించుకొని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత జీవించాలని వారి తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కుంచపు చంద్ర, పాపారాయుడు, ఎం నరసింహులు,గంగాద్రి, ఆర్కే టైలర్ రామకృష్ణ, ఆటో బాషా తదితరులు పాల్గొన్నారు,

# ముత్యాల ముగ్గుల్లో అమరావతి..!!





-మొదటిపేజీ తరువాయి

పరిటాల సునీత పరిశీలించారు. ప్రతి ఇంటి వద్ద ఆమె ఆగి... అందంగా ముగ్గులు వేసిన వారిని అభినందించారు. వారిని శాలువాలతో సత్కరించి.. చీరలు బహుకరించారు. అందరికంటే బాగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురుని ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇందులో ప్రథమ బహుమతి జై అమరావతి ముగ్గు వేసిన నాగసుధ గెలుచుకున్నారు. రెండవ బహుమతి కమలం ముగ్గు వేసిన నాగమణి, మూడో ముగ్గు జై జనసేన ముగ్గు వేసిన సరిత అనే మహిళలు బహుమతులు గెలుచుకున్నారు. గ్రామంలో అమరావతి సంబరాలు చూస్తుంటే ఒక పండుగ వాతావరణం తలపిస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సంక్రాంతి తరహాలో ముగ్గులు వేసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా అమరావతి రాజధానిపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ తరహాలో మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. ఇప్పుడు అందరూ సగర్వంగా మా రాజధాని అమరావతి అని చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపారన్నారు. పార్లమెంటులో ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఇక భవిష్యత్తులో రాజధానిని ఎవరూ కదిలించలేని విధంగా మార్చారన్నారు. మావిగన్ అంటూ జగన్ చేస్తున్న ప్రేలాపనలపై ఎటు చూసినా ఆగ్రహం వ్యక్తవుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**6మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

రామగిరి మండలానికి చెందిన 6మంది లబ్ధిదారులకు, 4లక్షల 55వేల రూపాయల విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్నారంటూ ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాని ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ సాయం అందుతోందన్నారు.

## నేడు యాడికి కి చంద్రబాబు.....
## పర్యటనకు సర్వం సిద్ధం.





అనంతపురం, ఏప్రిల్ 05 :సీమ వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాడికి మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో.. సీఎం పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి నీటి భద్రత – సాగునీటి సంఘాల భద్రత పేరుతో నీటి సంరక్షణ 100 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సంబంధిత కార్యక్రమాల ఏర్పాట్లను రాష్ట్ర రిహాబిలిటేషన్ ఽ రీ సెటిల్మెంట్ డైరెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా యాడికి మండలం వేములపాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో, యాడికి మార్కెట్ యార్డులో, పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద పలు కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా హెలిప్యాడ్ లో హెలిప్యాడ్ సిద్ధంకాగా, పార్కింగ్, క్యాడర్ మీటింగ్ కోసం ఏర్పాట్లు వెంటనే పూర్తి కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాడికి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న ప్రజావేదిక వద్ద సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, బ్యారికేడింగ్, మెటీరియల్ సప్లయి, కుర్చీల ఏర్పాటు, డయాస్ ప్లానింగ్, మినిట్ టు మినిట్ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద అన్ని రకాలుగా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ – ఆర్వైఎస్ఎస్ (రైతుకు సాధికార సంస్థ) వారి పిడిఎంఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) కింద బీడు భూములను పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా చేపట్టే ప్రకృతి వ్యవసాయం, డ్వామా పరిధిలో ఎన్ఆర్ఈజిఏ కింద బౌండరీ ట్రెంచ్ లు, ఏపీఎంఐపి కింద డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. సీఎం పర్యటన కోసం వేగవంతంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓలు వసంతబాబు, ఆర్బిఎస్కె శ్రీనివాస్, ఎస్డీసి రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎల్డివో విజయలక్ష్మి, డిపిఓ మరియు జడ్పి సిఈఓ నాగరాజు నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మండల ఎంపిపి రంగయ్య, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జివన్ రాయ్ సేవలు విలువ కట్టలేనివి..!!





**.....డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.**

పుట్టపర్తి, ఏప్రిల్ 05:సీమ వార్త

భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. విజయసారథి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి మోహన్ రామ్, బి.సుదర్శన్ పిడి ఎన్.టి. రామాంజినమ్మ (ఎస్సి కమిషన్ సభ్యురాలు), శ్రీ బేకరీ గంగాధర్ (ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్), డీవీఎంసీ సభ్యులు శ్రీ పైపల్లి నరసింహ,ఎస్. రంజినేయులు, పైపల్లి గంగాధర్ , ఎం.ఎన్. మూర్తి (మాజీ డీవీఎంసీ సభ్యులు), శ్రీ రామకృష్ణ (హైకోర్టు అడ్వకేట్),అరుణ (ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్), శ్రీ హనుమప్ప (జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి), శ్రీ పత్తి చంద్రశేఖర్ (ఏపీ స్టేట్ ఇరిగేషన్ కోఆపరేషన్ డైరెక్టర్), శ్రీ చిన్నపల్లి లక్ష్మీనారాయణ, శ్రీ కాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులు, శ్రీ వలిపి శ్రీనివాసులు (స్టేట్ వడ్డే కార్పొరేషన్ డైరెక్టర్) ఫోటో సాయి, సురేష్ నాయక్, రామయ్య, ఓబుల కుమార్ (మోప్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్), కేశప్ప (జై భీమ్ ఆల్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్), సి.వి. ప్రసాద్ (స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), డి. శేఖర్ (జై భీమ్ జిల్లా ప్రెసిడెంట్) వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళలకు రక్షణ కరువైంది..!!



-మొదటిపేజీ తరువాయి

కొందరు ఎమ్మెల్యేలే మహిళలపై దారుణాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు ఉందని విమర్శించారు. టీటీడీ బోర్డు చైర్మన్ బీ.ఆర్.నాయుడు మహిళల పట్ల ప్రవర్తించిన తీరు అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆయనను పదవి నుంచి తొలగించకుండా అలాగే కొనసాగించడం ప్రభుత్వ వైఖరిపై అనుమానాలు కలిగిస్తోందన్నారు. ఇప్పటికైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎమ్మెల్యేలను, బీఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారి ఇళ్లను ముట్టడించే కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న వైయస్సార్సీపీ దళిత నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తాం
## జడ్పీ మాజీ చైర్‌పర్సన్

**జగిత్యాల :** రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు అధికార మదంతో చేసిన దాడిని జగిత్యాల జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణ పర్యాటకం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా రౌడీల రాజ్యంగా మార్చేశారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను ఎవరూ చెదిపేయలేరని అన్నారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. చిల్లర దాడులకు బీఆర్ఎస్ భయపడదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ అని, కేసీఆర్ సైనికులుగా ప్రజల పక్షాన సమస్యల పట్ల పోరాడుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, పాక్స్ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కమలాకర్ రావు, ఎల్లా రాజన్న, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి..
## హుజూరాబాద్ ప్రజలను శిక్షించకండి

హుజురాబాద్‌లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయినా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే చెత్త మొత్తం మా హుజురాబాద్ కు తీసుకురావడం ఎందుకు? మా ప్రజలు ఏం తప్పు చేశారు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. నిన్న నేను హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి అద్భుతంగా విజయవంతం చేశారని తెలిపారు. ఒక్క దుకాణం కూడా తెరవకుండా ప్రజలు ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఇది హుజురాబాద్ ప్రజల ఆవేదనకు నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి. కానీ హుజురాబాద్ ప్రజలను శిక్షించకండి అని కోరారు. ఇతర ప్రాంతాల చెత్తను మా హుజురాబాద్ పై మోపాలని ప్రయత్నించడం అన్యాయమని అన్నారు.

## కొలనూరులో వైకుంఠ రథానికి గ్రామస్తుల విరాళం

ఓదెల, ఏప్రిల్ 5 : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామంలో విరాళాలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని గ్రామస్తులకు ఆదివారం అందజేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక స్థలం వరకు వెళ్లడానికి అంతిమయాత్రకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామంలోని కొందరు 'మానవసేవయే మాధవ సేవ' పేరా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి వైకుంఠ రథానికి విరాళాలను సేకరించారు. విరాళాల రూపంలో వచ్చిన డబ్బులతో వైకుంఠ రథాన్ని కొనుగోలు చేసి ఆదివారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ కు చెందిన సామాజిక సేవకుడు, ప్రముఖ డాక్టర్ రఘురామన్ హాజరై విరాళాధాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలోనే సరైన తృప్తి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విరాళా దాతలతో పాటు నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అలాగే ప్లాస్టిక్ నిషేధానికి బట్ట సంచులను డాక్టర్ రఘురామన్ అందజేసి, అవగాహన కల్పించారు. గ్రామంలో రూపాయి తీసుకోకుండానే వైకుంఠ రథం అందుబాటులో ఉంచుతామని గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన ఓదెలు యాదవ్, సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, శివాలయం చైర్మన్ కలకొండ చిన్న రాజిరెడ్డి, పాకాల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బైరి రవి గౌడ్, మాజీ సర్పంచ్ మాటూరి వెంకటస్వామి, పెద్దపల్లి ఏఎంసీ డైరెక్టర్ కొల్లూరి చందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల నరసయ్య, పత్తి బుచ్చిరెడ్డి, జంగం కొమురయ్య, ఆర్యవైశ్య సంఘ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, యాంసాని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## రామునిపల్లిలో వైభవంగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

సుల్తానాబాద్ రూరల్ ఏప్రిల్ 5: పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని రామునిపల్లి గ్రామంలోని ఆలయంలో సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ను వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా నాగవెల్లి, పుష్ప యాగం, సప్తవర్ణాలు, తీర్థ ప్రసాదం వినియోగం. పండిత సన్మానం, తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో రామునిపల్లి సర్పంచ్ అనసూర్య, ఉప సర్పంచ్, పాలక వర్గం, కనుకుల సర్పంచ్ కర్రె కవిత, అర్చకులు. ఎస్ ప్రసాదచార్యులు, కాండూరి వాసు, అనిల్ కుమార చార్యులు, సంతోష్, శంకర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## సమన్వత్వానికి ప్రత్యేక బాబు జగజీవన్ రాయ్..!,

పుట్టపర్తి ఏప్రిల్ 5 సీమ వార్త.



సమానత్వానికి ప్రతీకగా నిలిచిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. ఆయన 119వ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని ౹ా+=ూ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ గారు మరియు ఇతర కార్పొరేషన్ డైరెక్టర్ లు తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి మోహన్ రామ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, షెడ్యూల్ కులాలు, తెగల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

4
# సీమవార్త
సోమవారం 6 ఏప్రిల్ 2026
సీమ వార్త తెలుగు దినపత్రిక

# రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత

- నల్లమాడ తెలుగు మహిళల రంగవల్లులు, తెలుగుదేశం నాయకులు సంబరాలు
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి ఆదేశాలు మేర
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఆదేశాల మేర

నల్లమడ మార్చి 05 సీమ వార్త.

నల్లమాడ మండలంలో తెలుగు మహిళల రంగవల్లులతో జై అమరావతి జై జై అమరావతి అని రంగవల్లుల రూపంలో రాజధాని గురించి రాజధానికి కల్పించిన చట్టబద్ధత గురించి రంగవల్లి రూపంలో జై మోడీ గారు జై చంద్రబాబు నాయుడు గారు, జై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, జై నారా లోకేష్ గారు, అనే నినాదాలతో సంబరాలు చేసుకున్నారు తెలుగుదేశం నాయకులు, కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్ , డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కే లక్ష్మన్న, పటాన్ బాబావలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో, లోకసభ రాజ్యసభలో చట్టబద్ధత కల్పించిన జరిగినదని, అద్భుతమైన రాజధాని అమరావతి, ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని, తెలుగు ప్రజలు ఎంతో అభిమానించే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పముతో అమరావతి అద్భుత నిర్మాణం శరవేగముతో జరుగుతున్నదని, తెలుగువారు గర్వించే విధంగా ఉంటుందని , శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో రాష్ట్రం అగ్రస్థానంలో దూసుకెళుతున్నదని, తెలుగువారు ఎక్కడున్నా మా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే విధంగా ఉంటుందని పలుమార్లు చంద్రబాబునాయుడు గారు పేర్కొనడం జరిగింది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఎంతో అద్భుతంగా హైటెక్ సిటీ మొదలగు ఎన్నో అద్భుతమైన నిర్మాణాలు, ఫ్యాక్టరీలు రాష్ట్రానికి వచ్చాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ప్రజలు వారికి కేవలం 11 సీట్లతో తగిన బుద్ధి చెప్పారని, ఇకనైనా వారు తెలుసుకొని ఆంధ్రుల రాజధాని అమరావతి అని వారు తెలుసుకుంటే మంచిదని లేకపోతే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇప్పుడున్న 11 స్థానాలు తర్వాత కూడా అదే స్థాయిలో వారికి బుద్ధి చెబుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్, మైలే రామచంద్ర, పఠాన్ బాబా వలి,కే మంజునాథ్ రెడ్డి, పాపారాయుడు, ఎం నరసింహులు, కే లక్ష్మన్న,డీలర్లు వై నరసింహులు, నాగరాజు, ఎం శంకర, అని మేటర్, అక్కులప్ప నాయక్,బేల్దారి ఆంజనేయులు, ఆది, ఆటో బాషా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,




# విజయ సాధకులను బళ్లారి వాణిజ్య మండలిచే గౌరవ సత్కారం

బళ్లారి, ఏప్రిల్ 04 సీమవార్త:

వివిధ రంగాలలో విశేష విజయాలు సాధించిన ప్రతిభావంతులను బళ్లారి జిల్లా వాణిజ్య మరియు పరిశ్రమల మండలి సన్మానించి, అభినందించి, ప్రోత్సహిస్తుందని; ఈ ప్రోత్సాహం ఆయా సాధకుల భవిష్యత్తు విజయాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని సంస్థ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ తెలిపారు.

శనివారం నాడు బళ్లారి జిల్లా వాణిజ్య మరియు పరిశ్రమల మండలి ఆడిటోరియంలో జరిగిన 'ప్రతిభావంతర రేఖాత' కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన విజయ సాధనకు ప్రోత్సాహం, స్ఫూర్తి మరియు సహకారం అత్యంత ఆవశ్యకమని ఆయన అన్నారు. ఈ దిశగా, వివిధ రంగాలలో విభిన్న విజయాలు సాధించిన విశిష్ట వ్యక్తులను తమ సంస్థ గుర్తించి, అభినందిస్తోందని చెప్పారు. విజయాలకు అంతం ఉండదని బళ్లారి జిల్లా వాణిజ్య మరియు పరిశ్రమల మండలి గౌరవ కార్యదర్శి కె.సి. సురేష్‌బాబు అన్నారు. ఇప్పటికే విజయాలు సాధించిన వారు భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, విజయం సాధించిన ప్రతి ఒక్కరూ సమాజానికి ఏదో ఒక రూపంలో తమ వంతు సేవలు అందించే దిశగా ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ రైల్వే బళ్లారి కార్యాలయంలో ముఖ్య వాణిజ్య అధికారిగా సేవలందిస్తున్న ఎస్. హొన్నూరుస్వామి; కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికైన సభ్యుడు బి. రామప్రసాద్, యూపీఎస్సీ పరీక్షలో 409వ ర్యాంకు సాధించిన సి. యశ్వంత్ కుమార్,786వ ర్యాంకు సాధించిన అనిరుధ్ కట్టిమణి, దాత డి.సి. బసన్నలను ఘనంగా సన్మానించి, అభినందించారు.






సన్మానం స్వీకరించిన అనంతరం సి. యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, "నేను ఎం బి బి ఎస్ చదువుతున్నప్పుడే ఒక అధికారిని కావాలని కలలు కన్నాను. నాలుగు సార్లు యూపీఎస్సీ పరీక్షలు రాశాను. నాలుగో ప్రయత్నంలో నేను విజయం సాధించగలిగాను. నన్ను అభినందించి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.

కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ సభ్యుడు బి. రామప్రసాద్ మాట్లాడుతూ, "కల్యాణ కర్ణాటక ప్రాంతం నుండి నిర్మాత విభాగంలో నేను విజయం సాధించాను," అని తెలిపారు. తన విజయం ఎంతోమంది కృషికి, ఆశీస్సులకు ఫలితమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎస్. దొడ్డనాగౌడ, ఉపాధ్యక్షులు సొంత గిరిధర్, పి. పాలన్న, సంయుక్త కార్యదర్శి వి. రామచంద్ర, కోశాధికారి నాగల్లి రమేష్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, వివిధ కమిటీల అధ్యక్షులు, ప్రత్యేక ఆహ్వానితులు మరియు ప్రత్యేక సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలికే ఇంజనీర్ వీరేష్‌పై దాడి ఖండనీయం

- బళ్లారి మున్సిపాలిటీ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ ఇలాంటి ఘటన జరగలేదు...
- మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్ రెడ్డి తీవ్ర ఆరోపణ

బళ్ళారి, ఏప్రిల్ 4 సీమవార్త:

మహానగర పాలిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (రాజుబు) వీరేష్‌పై కాంగ్రెస్ కార్పొరేటర్ కుబేర్ దాడి చేయడంతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనను ఖండిస్తూ చేపట్టిన సమ్మె నేటికి రెండో రోజుకు చేరుకుంది. పాలిక ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బీజేపీ ఎమ్మెల్యే సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఏఇఇ వీరేష్ ఒక నిబద్ధత కలిగిన అధికారి అని, ఆయనపై జరిగిన దాడి అత్యంత ఖండనీయమని అన్నారు. ఏ విషయానికైనా సరే, ఆ అధికారికి తగిన సమయం ఇచ్చి ఉండాల్సిందని, కానీ ఇలా అకస్మాత్తుగా దాడి చేయడం మానవత్వానికి విరుద్ధమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"వీరేష్ ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే దానికి బాధ్యులు ఎవరు?" అని ఆయన ప్రశ్నించారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలో మున్సిపల్ అధికారులపై ఇలాంటి దాడి జరగడం ఇదే మొదటిసారి కావడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఉండగా, బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మున్సిపల్ సిబ్బంది భారీ నిరసన ప్రదర్శన చేపడుతున్నారు. తాగునీరు మరియు చెత్త సేకరణ విభాగాల సిబ్బంది మాత్రమే ఉదయం రెండు గంటల పాటు విధులు నిర్వర్తించగా, మిగిలిన సిబ్బందందరూ తమ విధులను బహిష్కరించారు. ఈ ఘటనకు సంబంధించి బ్రూస్ పేట పోలీస్ స్టేషన్‌లో కార్పొరేటర్ కుబేర్‌పై కేసు నమోదైంది. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, ప్రాణహాని కలిగించడం మరియు దాడి చేయడం వంటి అభియోగాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసేంత వరకు తాము విధులకు హాజరుకాబోమని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ నిరసనకు రాష్ట్ర ఉద్యోగుల సంఘం కూడా మద్దతు తెలిపింది. 24 గంటల్లోగా నిందితుడిని అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఆ సంఘం హెచ్చరించింది.

నగరంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉన్న దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బీజేపీ సభ్యులు మోత్కర్ శ్రీనివాస్, హనుమంతప్ప, గుడిగంటి హనుమంతు, బీజేపీ నాయకులు వెంకటరమణ, మల్లన్న గౌడ తదితరులు పాల్గొన్నారు.





## క్రికెట్ మ్యాచ్ లో పాత్రికేయులపై పోలీస్ జట్టు విజయం.

పుట్టపర్తి ఏప్రిల్ 5 సీమ వార్త.

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన పోలీస్ - ప్రెస్ క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ జట్టు విజయం సాధించింది. పోలీస్ శాఖ తరపున ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలోని టీం, పాత్రికేయులు తరపున విజయ్ కుమార్ ఆధ్వర్యంలోని టీ లు ఆదివారం హిల్ వ్యూ స్టేడియం నందు 20- 20 క్రికెట్ మ్యాచ్ ఆడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు 157 పరుగులు చేసి 19 ఓవర్లలో ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన పాత్రికేయుల టీం 127 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఈ మ్యాచ్ లో పోలీసు జట్టు 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. విజయం సాధించిన అనంతరం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ - పాత్రికేయులు స్నేహ పూర్వక వాతావరణం లో తరచూ ఇలాంటి మ్యాచ్ లు ఆడాలని కోరారు. మ్యాచ్ గెలిచిన పోలీస్ జట్టు కు సీనియర్ పాత్రికేయుడు మురళి, వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జి సురేష్ కుమార్ లు విజేతలకు కప్ అందజేశారు.



## ఎమ్మార్పీఎస్ కార్యాలయ భవనం వద్ద... జగజీవన్ రాయ్ జయంతి వేడుకలు.

గోరంట్ల ఏప్రిల్ 5 సీమ వార్త.

గోరంట్లలో వేమన సర్కిల్ వద్ద ఎమ్మార్పీఎస్ కార్యాలయం నిర్మాణ భవనం వద్ద వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు సరోజ నాగే నాయక్, ఎం ఈ ఎఫ్ నాయకులు గౌరవ అధ్యక్షులు రమణ,ప్రధాన కార్యదర్శి పూజారి ఓబులేష్,కొమ్ము రామచంద్ర, నాగేష్ ఆదిఆంధ్ర, +.వెంకటేష్ బి.నర్సింహులు, మార్కెట్ వెంకటేష్, ఎంఆర్పిఎస్ మందల పల్లె గంగన్న,సైకిల్ నరసింహులు , తప్పెట నారాయణ,ఓబుల్ కుమార్, సోమశేఖర్ ?యువత కృష్ణ సాకేత్.తదితరులు పాల్గొన్నారు.



## శుభ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్



మడకశిర ఏప్రిల్ 5 సీమ వార్త :

నియోజకవర్గం పరిధిలోని పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న కుంచితి ఒక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప. తెలుగు యువత నాయకుడు ఉపాధ్యాయులు రాధాకృష్ణ సతీమణి శ్రీమంతం కార్యక్రమం లో పాల్గొన్న కుంచిటిగా వక్కలిగ సాధికర సమితి కన్వీనియర్ పాండురంగప్ప. అనంతరం రోళ్ల మండలం రత్నగిరి కి చెందిన సురేష్ గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల బి సి కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## ఈనెల 9న లేపాక్షి వారపు సంత, బస్టాండ్ లో రుసుము వసూలుకు వేలంపాట

లేపాక్షి ఏప్రిల్ 5 సీమ వార్త :

లేపాక్షి గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు 2026 - 27 సంవత్సరానికి వారపు సంత గేటు వసూలు, బస్టాండు లో గేటు వసులకు సంబంధించి బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. బస్టాండు ఫీజు వేలం పాటలో పాల్గొనేవారు రూ.6 లక్షలు, వారపు సంత వేలం పాటలో పాల్గొనేవారురూ. 5 లక్షలు గ్రామపంచాయతీ పేరిట డిడి తీయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు హెచ్చు వేలంపాట పాడిన వారు సంవత్సరం పాటు రుసుము వసూళ్లకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఆసక్తిగల ఔత్సాహికులు ఈ వేలంపాటలో డిపాజిట్ చెల్లించి పాల్గొన్న వచ్చని లేపాక్షి పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## గ్రామాభివృద్ధికి అభ్యాస కార్యక్రమాలు.

.....నరసరావుపేట అభ్యాస వర్గాల్లో పాల్గొన్న డా. బి. దేవరాజ్ స్వామి





గోరంట్ల ఏప్రిల్ 5 సీమ వార్త.

పల్నాడు జిల్లా నరసరావుపేట లో గ్రామ వికాస్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అభ్యాస వర్గాలు కార్యక్రమం రెండు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజ్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వికాస్ సమితి ప్రతినిధులు, పెద్దలతో కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అలాగే స్వామీజీ విరజానంద స్వామి గోశాల అభివృద్ధి, నిర్వహణపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. మారెమ్మ దేవి ఆలయ ట్రస్ట్ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై కొందరు ప్రముఖులతో డాక్టర్ దేవరాజ్ స్వామి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ సభ్యులు, గంగులప్ప, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రమణయ్య ,సుబ్బరాజు, ఆదిత్య రెడ్డి, మరియు గ్రామ వికాస్ సమితి పెద్దలు, పాల్గొన్నారు.

## గోరంట్లలో... బాబు జగజ్జివన్ రాయ్ జయంతి వేడుకలు.



గోరంట్ల ఏప్రిల్ 5 సీమ వార్త.

గోరంట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత మాజీ ఉప ప్రధాని దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 119వ జయంతి కార్యక్రమాన్ని గోరంట్ల దళిత సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ హనుమంతప్పటీడీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షులు కే ఎన్ బాబు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి ఓబుల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు కొంగల రమణ కాగానపల్లి లక్ష్మణ్ ఆటో యూనియన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి మందలపల్లి విజయ్ ఏజి తిప్పయ్య జిల్లా ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు